# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

శనివారం 18 జూలై 2026 | www.tmedia.net.in | సంపుటి : 11 | సంచిక : 199 | ధర : ₹5/-


# ఆట స్థలంలో అస్తిత్వ అజెండా!

- బ్యానర్లు, చేతి బ్యాండ్లతో అగ్గిరాజేస్తున్న ఆటగాళ్లు
- సమస్యలపై మైదానం నుంచే విశ్వానికి సందేశం

'నువ్వా నేనా' అంటూ మైదానంలో సాగే పోరాటంలో విజయగర్జన చేసేది కొందరైతే.. పరాజయం బాధతో తలవాల్చేసే ముఖాలు మరోకొన్నిరవి.

గేమ్ పూర్తయ్యాక ప్రపంచమంతా తమవైపే చూస్తున్న వేళ.. ఏళ్లుగా పరిష్కారమవ్వని సమస్యలను బ్యానర్లుగా ప్రదర్శిస్తున్నారు. విశ్వమంతా తమ అస్తిత్వ అజెండాను చాటుతున్నార్లు కొందరు. ఇదివరకు జాతివివక్షను నిరసస్తూ.. 'బ్లాక్‌లైవ్స్ మ్యాటర్స్', స్వలింగ సంపర్కులకు మద్దతుగా 'ఎల్జీబీటీ' పోస్టర్లు మైదానంలో వెల్లిశాయి.

తాజాగా ఫిఫా వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఇంగ్లండ్‌పై విజయం అనంతరం అర్జెంటీనా ఆటగాళ్లు వివాదాస్పద వైఖ్నరిని చూపడం ప్రస్తుతం నెట్టింట వైరలవుతోంది.




రాజకీయ, సామాజిక అంశాలపై మైదానం వేదిక అవుతుండటంపై క్రీడా ప్రపంచంలో చర్చ జోరందుకుంది.

# '3 ఇడియట్స్'లో రాంచోకు సోనమ్ వాంగ్‌చుక్‌కు సంబంధం లేదు: ఆమిర్ ఖాన్

## ఎన్నాళ్లుగానో ప్రచారంలో ఉన్న అపోహకు తెరదింపు




బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ తాజాగా '3 ఇడియట్స్' సినిమాపై ఎన్నాళ్లుగానో ప్రచారంలో ఉన్న అపోహకు తెరదించాడు. ఆ సినిమాలో అయన పోషించిన 'రాంచో' (పున్సుఖ్ వాంగ్డు) పాత్రను లడఖ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.

లండన్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆమిర్ ఖాన్, తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'లగాన్' చిత్రం 25 ఏళ్ల సందుర్భంగ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రేక్షకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా '3 ఇడియట్స్' సినిమాలోని రాంచో పాత్ర, సోనమ్ వాంగ్‌చుక్ మధ్య ఉన్న సంబంధంపై ప్రశ్నలు ఎదురవగా, ఆమిర్ పూర్తి వివరణ ఇచ్చారు.

◆ పాత్ర సృష్టి పూర్తిగా కల్పితం, ఎవరినీ ఉద్దేశించలేదని ఆమిర్ స్పష్టం.

# లంక లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం.. భారత మాజీ క్రికెటర్ అరెస్ట్



క్రికెట్ ప్రపంచంలో మరోసారి మ్యాచ్ ఫిక్సింగ్ భూతం కలకలం రేపింది. లంక ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ ప్రారంభానికి కొద్ది గంటల ముందే ఒక సంచలన పరిణామం చోటుచేసుకుంది. భారత మాజీ అండర్-19 క్రికెటర్, లంక లీగ్‌లోని జాఫ్నా కింగ్స్ ఫ్రాంచైజీ సహ యజమాని అయిన మంజోత్ కల్రాను శ్రీలంక స్పోర్ట్స్ యాంటీ కరప్షన్ విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఒక ఆటగాడికి భారీగా లంచం ఇవ్వజూపి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పురికొల్పినట్లు అతనపై తీవ్ర ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.

# నిషేధిత డ్రగ్‌తో దొరికిన పాకిస్తాన్ ఆల్‌రౌండర్.. మూడు నెలల నిషేధం..!



పాకిస్తాన్ సీనియర్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నవాజ్‌పై నిషేధం పడింది. ఐసీసీ నిషేధిత డ్రగ్ తీసుకున్నందుకు అతడు మూడు నెలలు సస్పెండ్ అయ్యాడు. భారత్, శ్రీలంక వేదికగా ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో నవాజ్ డోపింగ్ నిరోధక నియమాలను ఉల్లంఘించారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన ఐసీసీ.. నవాజ్‌పై నిషేధం విధించింది. అయితే.. అతడు పునరావాస కేంద్రంలో చికిత్సకు అంగీకరించడంతో సస్పెన్షన్‌ను ఒక నెలతో సరిపుచ్చింది ఐసీసీ.